ఒకవేళ ప్రజలు అదాన్ (నమాజు కొరకు పిలుపు) ఇవ్వడం మరియు మొదటి వరుసలో (సలాహ్ చేయడంలో) ఉన్న గొప్ప ప్రతిఫలం గురించి తెలుసుకుంటే, దానిని పొందడానికి లాటరీ వేసుకోవాల్సి వచ్చినా, వారు తప్పనిసరిగా లాటరీ వేసుకునే వారు

అబూ హరైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన, రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "ఒకవేళ ప్రజలు అదాన్ (నమాజు కొరకు పిలుపు) ఇవ్వడం మరియు మొదటి వరుసలో (సలాహ్ చేయడంలో) ఉన్న గొప్ప ప్రతిఫలం గురించి తెలుసుకుంటే, దానిని పొందడానికి లాటరీ వేసుకోవాల్సి వచ్చినా, వారు తప్పనిసరిగా లాటరీ వేసుకునే వారు. వారు ముందుగా మస్జిద్కు రావడంలో (తహ్జీర్) ఉన్న గొప్ప ప్రతిఫలం గురించి తెలుసుకుంటే, అందరూ
ముందుగా రావడానికి పోటీ పడేవారు. వారు ఇషా (రాత్రి నమాజ్) మరియు ఫజర్ (ఉదయం నమాజ్) లో ఉన్న ప్రతిఫలం గురించి తెలుసుకుంటే, ఎంత కష్టమైనా, నడవలేకపోయినా, కదలలేకపోయినా,
చాలా కష్టంగా అయినా, చేతుల మీద నడుస్తూ రావలసి వచ్చినా, ఆ నమాజులకు తప్పకుండా హాజరవుతారు."
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపినారు - ఒకవేళ ప్రజలు అదాన్ (నమాజ్కు పిలుపు) మరియు మొదటి వరుసలో (నమాజులో) నిలబడడంలో ఉన్న గొప్ప పుణ్యం, ఫలితాన్ని నిజంగా తెలుసుకుంటే, దానిని పొందేందుకు ఎవరు ముందుగా హక్కు పొందాలో నిర్ణయించేందుకు లాటరీ వేసుకోవాల్సి వచ్చినా వారు అలా చేసేవారు. అలాగే, నమాజ్ను ప్రారంభ సమయంలోనే మస్జిద్కు రావడంలో ఉన్న ప్రతిఫలం తెలుసుకుంటే, అందరూ ముందుగా రావడానికి పోటీ పడేవారు. ఇంకా, ఇషా (రాత్రి) మరియు ఫజర్ (ఉదయం) నమాజుల్లో ఉన్న ప్రతిఫలం, పుణ్యం ఎంత గొప్పదో తెలుసుకుంటే, వారు నడవలేకపోయినా, చేతుల మీద నడుస్తూ అయినా ఆ నమాజులకు తప్పకుండా హాజరవుతారు.

https://www.sunnah.global/hadeeth/te/show/65735